GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 218 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 30-01-2025 | పేజీలు : 3

# కుంభమేళాలో తొక్కిసలాట



- 30 మంది మృతి , 100 మందికి గాయాలు
- చెత్త డబ్బాలు తగిలి కిందపడ్డ భక్తజనం
- స్పందించిన రాష్ట్రపతి, ప్రధాని, సీఎం

**టి మీడియా, జనవరి29 ,ప్రయాగ్‌రాజ్ :** మహా కుంభమేళాలో తొక్కిసలాట జరిగింది. మౌని అమావాస్య సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు సంగమం వద్దకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో భక్తుల తాకిడికి బారికేడ్లు విరగడం వల్ల తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 20 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. మరో 100 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. వెంటనే స్పందించిన సిబ్బంది వారిని అంబులెన్సుల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అమృతస్నానం కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నట్లు అఖాడాలు ప్రకటించారు.తొక్కిసలాటపై కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో మాట్లాడారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడం వల్ల చాలామంది కింద పడిపోయారని చెప్పారు.

### ప్రధాని మోదీ ఆరా

తొక్కిసలాట ఘటన నేపథ్యంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. గంటలో మూడు సార్లు సీఎంతో మాట్లాడి తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఘటనపై ఆరా తీశారు. మరోవైపు, సీఎం యోగి భక్తులకు విజ్ఞప్తి చేశారు. “త్రివేణి సంగమం ప్రధాన కేంద్రం వద్దకు రాకుండా సమీపంలోని ఘాట్ల వద్ద పుణ్యస్నానాలు ఆచరించండి. ఆదేశాలు, సూచనలను పాటిస్తూ అధికారులకు సహకరించండి. ఎలాంటి వదంతులను నమ్మొద్దు” అని యూపీ సీఎంఓ ప్రకటన విడుదల చేసింది.

### భారీ ట్రాఫిక్ జామ్

కుంభమేళాకు భక్తులు పోటెత్తడం వల్ల అటుగా వెళ్లే జాతీయ రహదారిపై భారీ రద్దీ నెలకొంది. దాదాపు 20 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. అయితే తొక్కిసలాట ఘటన తీవ్రమైనది కాదని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆకాంక్ష రాణా తెలిపారు. క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారని చెప్పారు.అయితే బుధవారం ఒక్కరోజే 10 కోట్లమంది తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. త్రివేణీసంగమ ప్రాంతాన్ని కొన్ని రోజులపాటు నో వెహికల్ జోనుగా ప్రకటించారు. సాయంత్రం 6.45 గంటలకు హెలికాప్టర్ల ద్వారా భక్తులపై 25 క్వింటాళ్ల గులాబీ పూలవర్షం కురిపించనున్నారు. వివిధ అఖాడాల నుంచి సాధువుల ఊరేగింపులు ఉంటాయి. 1 నుంచి 8 తరగతుల స్థానిక విద్యార్థులకు జనవరి 28, 29, 30 తేదీల్లో సెలవులు ప్రకటించారు. అలహాబాద్ హైకోర్టు సైతం మౌనీ అమావాస్యకు బుధవారం సెలవుగా ప్రకటించింది. కుంభమేళా చరిత్రలో తొలిసారిగా ఈశాన్య రాష్ట్రాల నుంచి 22 మంది సాధువులు, వేలాదిగా భక్తులు అమృత స్నానాలకు ప్రయాగ్‌రాజ్‌కు విచ్చేశారు. మౌనీ అమావాస్య సందర్భంగా రైల్వేశాఖ మొత్తం 360 రైళ్లను నడుపుతోంది.తొక్కిసలాటపై కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో మాట్లాడారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడం వల్ల చాలామంది కింద పడిపోయారని చెప్పారు.

### రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

త్రివేణీ సంగమంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు.ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధితులకు సహాయసహకారాలను అందించేందుకు యూపీ ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని మోదీ తెలిపారు. ఈ ఘటనపై సీఎం యోగితో మాట్లాడి, వివరాలన్నీ తెలుసుకున్నట్లు చెప్పారు. బాధిత భక్తులకు సహాయం అందించే విషయంలో యూపీ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటున్నామని అన్నారు.

### పరిస్థితి అదుపులో ఉంది : సీఎం యోగి

త్రివేణీ సంగమంలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో భక్తులకు సీఎం యోగి కీలక సూచన చేశారు. భక్తులంతా సంగమంలోని ప్రధాన ఘాట్ వద్దే పుణ్యస్నానానికి పోటీ పడొద్దని కోరారు. వారికి సమీపంలో ఏ ఘాట్ ఉంటే ఆ ఘాట్‌లో పుణ్యస్నానాలు చేయాలని అభ్యర్థించారు. ప్రస్తుతం త్రివేణీ సంగమంలోని ప్రధాన ఘాట్ వద్ద భక్తుల తాకిడి ఎక్కువగా ఉందన్నారు. ఈ ఘటనలో కొందరికి తీవ్ర గాయాలైనట్లు చెప్పారు. బుధవారం దాదాపు 10 కోట్ల మంది భక్తులు ప్రయాగ్?రాజ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. 'ప్రధాని మోదీ నాకు నాలుగు సార్లు ఫోన్ చేసి తొక్కిసలాట ఘటనపై ఆరాతీశారు. సహాయక చర్యలను వేగవంతం చేయమని సూచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, గవర్నర్ ఆనందీబెన్ పటేల్‌లు కూడా ఎప్పటికప్పుడు ఈ ఘటనపై సమీక్షిస్తున్నారు' అని యోగి తెలిపారు.

---

## ఉద్యోగులు విరమణ వయసు పెంచేది లేదు

- స్పష్టం చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- ఫిబ్రవరి 7న ఐటీకి సంబంధించి కీలక ప్రకటన



**టీ మీడియా, జనవరి 29, హైదరాబాద్ బ్యూరో :** ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు. ఫిబ్రవరి 7న ఐటీకి సంబంధించి పెద్ద ప్రకటన ఉండబోతోందని తెలిపారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో శ్రీధర్‌బాబు మంగళవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. డ్రైపోర్టు లింక్ పరిష్కారమైందన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాట్లాడారని తెలిపారు. తెలంగాణలో రెండు డ్రైపోర్ట్‌లు వస్తున్నాయన్నారు. టైర్-2 సిటీల్లో పరిశ్రమలు, ఐటీ అభివృద్ధి చేస్తామన్నారు. ఐటీకి సంబంధించి ఈస్ట్ సిటీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. చర్లపల్లి వద్ద పెద్దఎత్తున అభివృద్ధి చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు.గత బీఆర్ఎస్ ఐటీ పాలసీని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొత్త పాలసీని తీసుకొస్తామని వివరించారు. హైదరాబాద్ చుట్టూ ఐటీ అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు. నాలుగేళ్లలో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ తీసుకొచ్చిన పెట్టుబడుల కంటే అధికంగా ఈఏడాదిలోనే వచ్చాయని చెప్పారు. వీటిని గ్రౌండ్ చేయడానికి ఇప్పటికే దృష్టి సారించినట్లు వివరించారు. తరగాలో హైదరాబాద్ చూట్టూ మాల్స్ తెచ్చే యోచనలో ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. మంత్రులు ఎవరు అలక, అసంతృప్తిలో లేరన్న ఆయన ఆర్థిక పరిస్థితిపై అందరికీ అవగాహన ఉందన్నారు. అవినీతి ఆరోపణలు నిజం కాదని మంత్రి పేర్కొన్నారు.వాళ్లు చాలా వ్యూహాత్మకంగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని చంద్రబాబుది విశాల దృక్పథమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. చంద్రబాబు చాలా పెద్ద ప్రణాళికలతో దావోస్ వచ్చారన్న ఆయన ఇప్పటికే పలు ఎంఓయూలు చేసుకున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు అపార వనరులు ఉన్నాయని, విస్తారమైన సముద్రతీర ప్రాంతం ఉండడంతో అక్కడ మంచి పరిశ్రమలు వచ్చే అవకాశాలున్నాయని వివరించారు. అయితే ఎంఓయూలు చేసుకున్న వాటి గురించి దావోస్‌లో ఎందుకు ప్రకటించలేదని ఏపీ ఐటీశాఖ మంత్రి లోకేశ్‌ను అడిగారని అందుకు ఆయన ఆ వివరాలన్ని తమ రాష్ట్రంలోనే చెబుతామని అన్నారని చెప్పారు. దీని ప్రకారం చూస్తే వాళ్లు పెట్టుబడుల విషయంలో వ్యూహాత్మకంగా ఉన్నారని తెలిపారు.

ఈ వయసులో కూడా చాలా ఫిట్‌గా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అనుకూలతలు, పెట్టుబడులు పెట్టించేందుకు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు అల్టిమేట్ అన్నారు. ఆయన మాటలు చాలా పెద్దరికంగా ఉన్నాయని వివరించారు. హైదరాబాద్‌ను డిస్టర్బ్ చేసే మూడ్‌లో ఆయన లేరని, నగరం ఇంకా అభివృద్ధి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. దావోస్‌లో మైనస్ 8 నుంచి మైనస్ 11 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు ఉన్నాయని, తామంతా స్వెటర్లు, జాకెట్లు వేసుకుంటే చంద్రబాబు మాత్రం సాధారణ దుస్తుల్లోనే ఉన్నారని చెప్పారు. ఈ వయసులో కూడా ఆయన చాలా ఫిట్‌గా ఉత్సాహంగా ఉన్నారని చెప్పారు.

## పంచాయతీ ఎన్నికలు త్వరలోనే

- క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- బీసీ రిజర్వేషన్లపై నివేదిక సిద్ధం
- అందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు



**టీ మీడియా, జనవరి 29, హైదరాబాద్ బ్యూరో :** సమగ్ర కుల గణన సర్వే విశ్లేషణ కొలిక్కి వచ్చింది. ఫిబ్రవరి 2 నాటికి నివేదిక సమర్పించనున్నట్లు డెడికేటెడ్ కమిషన్ అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. ముసాయిదా నివేదిక రెండు రోజుల్లో ఇవ్వనున్నట్లు వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక అందిన తర్వాతే పంచాయతీ ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లెక్కన పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరి నెలలో జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రోజు సమీక్షలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి డెడికేటెడ్ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందిన తర్వాత మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు.

కోటి 16 లక్షల నివాసాల్లో సర్వే డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదిక వచ్చిన తర్వాత మంత్రివర్గ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 16 లక్షల 14 వేల 349 నివాసాల్లో 2024 నవంబరు 9 నుంచి సుమారు 87వేల మంది 76 ప్రశ్నలతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల గణన సర్వేను నిర్వహించారు.

**బీసీ రిజర్వేషన్లు ఖరారు :** రాష్ట్ర ప్రణాళిక విభాగం చేపట్టిన సమగ్ర సర్వేలో తేలిన గణాంకాలను విశ్లేషించిన డెడికేటెడ్ కమిషన్ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై నివేదికను సిద్ధం చేసింది. రాష్ట్రంలో బీసీలు సుమారు 55 శాతం ఉన్నట్లుగా సర్వేలో తేలినట్లు సమాచారం. పంచాయతీ ఎన్నికలపై బుధవారం (జనవరి 29న) నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డికి అధికారులు వివరాలను తెలిపారు. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. కులగణనపై జాతీయ స్థాయిలో ప్రశంసలు సామాజిక సాధికారతతో పాటు కులగణన సర్వే భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడుతుందన్నారు. సర్వే విజయవంతంగా నిర్వహించారని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల సర్వేపై జాతీయ స్థాయిలో ప్రశంసలు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

ఇచ్చిన మాట ప్రకారమే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్?లో నిర్వహించిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కుటుంబ సభ్యుల వారీగా విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం, భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తులు, పొందిన రిజర్వేషన్ ప్రయోజనాలు సంక్షేమ పథకాల లబ్ధి, తీసుకున్న రుణాలు తదితర వివరాలు సేకరించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ ఈ గణాంకాలను వినియోగించుకోనుంది.

---

## ఏపీలో వాట్సప్ గవర్నెన్స్

### -సీఎం చంద్రబాబు సమీక్ష




**టీ మీడియా, జనవరి 29, అమరావతి :** ఏపీలో కొంత శకం ప్రారంభం కానుంది. రేపటి నుంచే రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ సేవల్ని అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రజల చేతికే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీనికి కావాల్సిందల్లా ఒక్క సెల్?ఫోన్ మాత్రమే. పౌరులకు ఏం కావాలన్న ఫోన్?లోనే ఒక్క క్లిక్?తో ప్రభుత్వ పాలన ఫలాలు అందుబాటులోకి వస్తాయి.దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టనున్న ఈ వాట్సాప్ గవర్నెన్స్‌తో తొలి విడుతలో 161 సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాట్సప్ గవర్నెన్స్?తో ప్రజా జీవన శైలిలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. హైటెక్ సీఎంగా కీర్తి గడించిన చంద్రబాబు రాష్ట్రంలో ఈ విధానంను అందుబాటులోకి తెచ్చేందుకు తీవ్ర స్థాయిలో కసరత్తు చేశారని అధికారులు పేర్కొన్నారు. ప్రజలకు నేరుగా వేగంగా పాలనా ఫలితాలు అందేందుకు ఈ విధానం ఎంతగానే దోహదపడుతుందని వారు తెలిపారు. సీఎంకు ప్రజంటేషన్ వాట్సప్ గవర్నెన్స్ అమలు పై సీఎం చంద్రబాబు ఇవాళ సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రభుత్వం రేపటి నుంచి అందుబాటులోకి తీసుకురానున్న నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశానికి ఉన్నతాధికారులందరు హాజరయ్యారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు.

**పత్రాల కోసం తిరిగే విధానానికి స్వస్తి :** వాట్సాప్ ద్వారా సేవలను పొందాలనుకునే వారు ఏ విధంగా ఆప్షన్‌లను ఎంచుకుంటారనే దానిపై సీఎంకు అధికారులు వివరించారు. రెండవ విడతలో మరిన్ని సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. మొదటి విడతలో భాగంగా దేవాదాయ, ఇంధనశాఖ , ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్‌ఎఫ్, మున్సిపల్ వంటి వివిధ శాఖల్లో సుమారు 161 సేవలను ప్రవేశపెట్టనుంది. దేశంలోనే మొదటి సారి వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్నామని, ధృవపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకనున్నామని సీఎం స్పష్టం చేశారు.

**సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు :** పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ఆ దిశగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం అన్నారు. ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో పాలన, ప్రభుత్వ సేవలను పౌరులకు వేగవంతంగా అందజేయడానికి ఈ విధానం సులభతరం కానుంది. రేపు వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్ అధికారికంగా ప్రారంభించనున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో మోగిన ఎమ్మెల్సీ ఎన్నికల నగారా




**టీ మీడియా, జనవరి 29,ఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటించింది. ఫిబ్రవరి 3న ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 3 నుంచి 10 వరకూ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 11న స్క్రూటినీ నిర్వహించ నున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.నామినేషన్ ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి తేదీగా ఎన్నికల సంఘం పేర్కొంది. కాగా, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటించింది.

మిగతా 2లో..

# టెలిగ్రామ్ యాప్‌లో వ్యభిచార దందా

- అదుపులో 9 మంది విదేశీ యువతులు
- పరారీలో ప్రధాన నిందితుడు




**టీ మీడియా, జనవరి 29, హైదరాబాద్ బ్యూరో:** విదేశీ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టును హ్యూమన్ ట్రాఫికింగ్, మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు రట్టు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గౌలిదొడ్డి టీఎన్జీవోస్ కాలనీలో విదేశీ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే పక్కా సమాచారంతో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. టీఎన్జీవోస్ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్‌లో టెలిగ్రామ్ యాప్ ద్వారా గత మూడు నెలలుగా విదేశీ అమ్మాయిలతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వివిధ దేశాల నుంచి యువతులు : విటులు అపార్ట్?మెంట్ దగ్గరకు చేరుకోగానే టెలిగ్రామ్?లో పంపిన లింకును మాయం చేసి ఎలాంటి ఆధారాలు లేకుండా జాగ్రత్త పడుతున్నారని పోలీసులు వెల్లడించారు. కెన్యా, టాంజానియా, బ్యాంకాక్?కు చెందిన యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.
తొమ్మిది మంది విదేశీ యువతులు పోలీసుల దాడుల సమయంలో, ఇద్దరు లీజు ఏజెంట్లు, ఒక కస్టమర్?ను అదుపులోకి తీసుకున్నామని ఎస్ఓటీ విభాగం తెలిపింది. తొమ్మిది మంది విదేశీ యువతులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం వారిని గచ్చిబౌలి పీఎస్?కు తరలించి కేసును లా అండ్ ఆర్డర్ పోలీసులకు అప్పగించారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ ముఠాకు చెందిన ప్రధాన నిందితుడు మాత్రం ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలిపారు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## హోటళ్లు, షాపింగ్ మాల్స్‌లో
# రహస్య కెమెరాలు

- హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం



**టీ మీడియా, జనవరి 29, హైదరాబాద్ బ్యూరో :** రహస్య కెమెరాల విక్రయంపై తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. రహస్య కెమెరాల విక్రయాన్ని సవాలు చేస్తూ హెవెన్ హోమ్స్ సొసైటీ వ్యవస్థాపకురాలు వరలక్ష్మి పిటిషన్? దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుకలతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. విధివిధానాలు లేకపోవడం వల్ల సిక్రెట్ కెమెరాలను మార్కెట్, ఆన్‌లైన్‌లో నేరుగా విక్రయిస్తున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. కొంతమంది వాటిని వాష్‌రూమ్‌లు, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌లో, ఎక్స్‌రే గదుల్లో అమరుస్తున్నారని, ఈ కెమెరాల క్రయవిక్రయాలపై ఎలాంటి విధివిధానాలు లేవని, దీనివల్ల విచ్చలవిడిగా దుర్వినియోగం జరుగుతోందని పిటీషనర్? తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సమయం కావాలన్న కేంద్రం తరఫు న్యాయవాది : వెంటనే విచారణ జరిపి రహస్య కెమెరాల క్రయ, విక్రయాలను నియంత్రించడానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ప్రతివాదులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను పిటిషన్?లో చేర్చారు. రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయగా, కేంద్రం తరఫు న్యాయవాది సమయం కావాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ అంశంపై ఇప్పటికే ఆలస్యమైందని దీనిపై తుది వాదనలు విని తగిన ఆదేశాలు జారీ చేయాలని పిటీషనర్ తరఫు న్యాయవాది కోర్టును కోరారు. ఫిబ్రవరి 28వ తేదీ లోపు కౌంటర్ దాఖలు చేయడానికి కేంద్రం తరఫు న్యాయవాదికి చివరి అవకాశం ఇచ్చిన సీజే ధర్మాసనం తదుపరి విచారణను మార్చి 30వ తేదీకి వాయిదా వేసింది.

## తెలుగు రాష్ట్రాల్లో
## -మోగిన ఎమ్మెల్సీ ఎన్నికల నగారా

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదల చేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. కాగా, ఖాళీ కానున్న ఈ మూడు స్థానాలకు ప్రస్తుతం జీవన్ రెడ్డి, కూర రఘోత్తమ్ రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.
ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు షెడ్యూల్ విడుదల అయ్యింది. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించి మార్చి 3న ఓట్ల లెక్కింపు చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదలైన తక్షణమే ఎన్నికలు జరగనున్న జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని ఎలెక్షన్ కమిషన్ ప్రకటన జారీ చేసింది.

## పశు బల ప్రదర్శనను ప్రారంభించిన
## -డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జనవరి 29, వనపర్తి బ్యూరో :** పట్టణ కేంద్రంలో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా అంతరాష్ట్ర అఖిలభారత ఒంగోలు జాతి పశు బల ప్రదర్శన బండలాగుడ పోటీలను ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కాసేపు బండలాగుడ పోటీలను వీక్షించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రానున్న రోజులో పశు సంపద పెరగాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంత రైతులతో పాటు అనేక ప్రాంత రైతులు ఈ బండలాగుట పోటీలను వీక్షించడానికి వీచేసిన రైతులకు చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థాయిల నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధి పెబ్బేర్ రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరగాళ్లు ఉన్నారు జాగ్రత్త : ఎస్సై సురేష్

**టీ మీడియా, జనవరి 29 అమరచింత** :మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు గురించి మరిచింత ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు ధని అప్, లోన్ యాప్, రకరకాల పేర్లతో ప్రజలను మోసం చేస్తున్నారు. విమర్శింత మండలంలో పామ్ రెడ్డి పల్లి, మరో చింత ఇంకా అనేక గ్రామాల ప్రజలు మోసపోయి పోలీస్ స్టేషన్లకు వస్తున్నారని, మీకు తెలియని యాప్స్ గాని లింకులు గాని ఓపెన్ చేయొద్దని దీనిపై అవగాహన కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నెలకు రెండుసార్లు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కష్టం చేయకున్నా వచ్చే డబ్బులు వస్తున్నాయని ఇక్కడ నుండి పోయి ప్రజలను ఏ విధంగా ఆన్లైన్లో మోసం చేయాలో తెలుసుకొని వచ్చి ఇక్కడి వాళ్లు చాలా మంది నేరస్తులుగా తయారవుతున్నారని ప్రజలు ఎక్కువ వడ్డీ డబ్బు ఆశ చూపే ఆప్స వచ్చాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అమరచింత ఎస్సై సురేష్ తెలిపారు



## మాదిగల ఆకాంక్షను చాటేందుకే లక్షల డప్పులు

### ఎకొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

**టీ మీడియా, జనవరి 29, వనపర్తి బ్యూరో :** లక్షల డప్పులు వేల గొంతులు ప్రచార రథయాత్ర కు ఘన స్వాగతం పలికిన వనపర్తి జిల్లా కొత్తకోట చౌరస్తా లో ప్రజలు, ఎమ్మార్పీఎస్ నాయకులు. ఆట పాటలతో ఆకట్టు కుంటున్న రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ డప్పు స్వామి . ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం లక్షల డప్పులు వేల గొంతుల రథయాత్రకు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, కొత్తకోట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు 22వ రోజు ఘనంగా స్వాగతం పలికారు. లక్షల డప్పులు వేల గొంతులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ డప్పు స్వామి కళాబృందం ద్వారా సుదీర్ఘ గా ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 ఏళ్లుగా జరుగుతున్న సమయంలో ఎందరో మాదిగ అమరవీరులు ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల వారి త్యాగాలను గుర్తు చేసుకొని 58 మాదిగ ఉపకులాల ప్రజలకు విద్యాపరంగా,ఉద్యోగ పరంగా జరుగుతున్న అన్యాయాలపై వేల గొంతులు లక్షల డప్పులు జోగులమ్మ గద్వాల జిల్లా అధ్యక్షులు చరణ్ మాదిగ .గాయకులు. మల్లెపు నరసింహ, జమ్ముల మానస, పాము నాగులు చక్కటి ఆటపాటలతో ప్రజలకు తెలియజేశారు. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ నడిబొడ్డున అంబేడ్కర్ సచివాలయం ముందు జరగబోయే లక్షల డప్పులు వేల గొంతులు మహాప్రదర్శనను భారీ ఎత్తున విజయవంతం చేయుటకై ప్రతి ఒక్క మాదిగ సోదరుడు చంకన డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు జేఎం. మిస్సెక్, ఇంటిగ్రేటెడ్ జిల్లా అధ్యక్షులు మంద ప్రశాంత్, వెయ్యి గొంతులు లక్ష డప్పులు ప్రోగ్రాం కన్వీనర్ ప్రేమ్ ధన్ కో కన్వీనర్ , గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త ,తగుల వెంకటస్వామి మాదిగ, ఎం ఈ ఎఫ్ నాయకులు మీసాల నాగరాజు మాదిగ , ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి జేఆర్ కుమార్, భాస్కర్ , అయ్యన్న , ప్రశాంత్ , బోయెజ్, భరత్ భూషణ్ , ప్రసాద్ మాదిగ , కిరణ్ సంపత్ కుమార్. సుజనం, సంజీవరావు, నాగరాజు, రాకేష్, నవీన్, రాజు, కొమ్ము రవికుమార్, నిక్సన్, జయ శేఖర్, శివయ్య ,కంచిరావుపల్లి , వెంకటేష్, రవివర్మ, రాజశేఖర్, శివ , రోజా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## దశదినకర్మ కు హాజరైన
## ఎడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, జనవరి 29, వనపర్తి బ్యూరో :** రాణి అవంతి బాయ్ లోడ్ భవన్ ధూల్ పేట్ లో మాజీ టీ పీ సీ సీ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ ప్రేమ్ లాల్ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ప్రేమ్ లాల్ లేని లోటు నుంచి త్వరగా కోలుకొని ధైర్యంగా ఉండాలని మనోధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# అన్నీ సగం సగం ఏర్పాట్లే

## - కేంద్రం, యోగి సర్కార్?పై విపక్షాలు ఫుల్ ఫైర్



**టి మీడియా, జనవరి 29, ఢిల్లీ:** మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై కేంద్రం, ఉత్తర్?ప్రదేశ్ ప్రభుత్వంపై విపక్షాలు మండిపడ్డాయి. సగం సగం పనుల వల్లే తొక్కిసలాట జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది. మహా కుంభమేళా నిర్వహణను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కంటే సమర్థవంతమైన వ్యక్తికి అప్పగించాలని విమర్శించింది. కుంభమేళాకు వీఐపీల రాకపోకలను నియంత్రించాలని డిమాండ్ చేసింది.

### 'రూ.వేల కోట్లు ఖర్చు చేసినా ఏర్పాట్లు అంతంత మాత్రమే'

"మహా కుంభమేళాలోని త్రివేణి సంగమం ఒడ్డున జరిగిన తొక్కిసలాటలో భక్తుల మరణాలు, గాయపడిన వార్తలు నన్ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలి. వీఐపీల రాక, సెల్ఫ్ ప్రమోషన్ వంటివి ఆపాలి. చాలా ముఖ్యమైన షాహీ స్నానాలు ఇంకా మిగిలి ఉన్నాయి. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా మేల్కొని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలి. వసతి, ఆహారం, ప్రథమ చికిత్స మొదలైన వాటిని భక్తులకు కల్పించాలి. వీఐపీల కదలికలను నియంత్రించాలి. మన సాధువులు, ఋషులు కూడా ఇదే కోరుకుంటున్నారు. బాధితులకు కాంగ్రెస్ కార్యకర్తలు సాయం చేయాలి. కుంభమేళా కోసం రూ.వేల కోట్లు ఖర్చు చేసినా ఏర్పాట్లు అంతంత మాత్రంగానే ఉన్నాయి" అని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

**అఖిలేశ్ స్పందన ఇదే**
**ఏర్పాట్లు అంతంత మాత్రమే'**

"మహా కుంభమేళాలోని త్రివేణి సంగమం ఒడ్డున జరిగిన తొక్కిసలాటలో భక్తుల మరణాలు, గాయపడిన వార్తలు నన్ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలి. వీఐపీల రాక, సెల్ఫ్ ప్రమోషన్ వంటివి ఆపాలి. చాలా ముఖ్యమైన షాహీ స్నానాలు ఇంకా మిగిలి ఉన్నాయి. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా మేల్కొని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలి. వసతి, ఆహారం, ప్రథమ చికిత్స మొదలైన వాటిని భక్తులకు కల్పించాలి. వీఐపీల కదలికలను నియంత్రించాలి. మన సాధువులు, ఋషులు కూడా ఇదే కోరుకుంటున్నారు. బాధితులకు కాంగ్రెస్ కార్యకర్తలు సాయం చేయాలి. కుంభమేళా కోసం రూ.వేల కోట్లు ఖర్చు చేసినా ఏర్పాట్లు అంతంత మాత్రంగానే ఉన్నాయి" అని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

### 'నిర్వహణ లోపం వల్లే తొక్కిసలాట'

ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాట కారణంగా అనేక మంది భక్తులు మరణించడం, గాయపడడం బాధాకరమని లోక్ సభలో విపక్షనేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తెలిపారు. "మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలి. నిర్వహణ లోపం, సాధారణ భక్తుల కంటే వీఐపీల రాకపై అధికారుల ప్రత్యేక దృష్టి పెట్టడమే ఈ విషాద సంఘటనకు కారణం. బాధిత కుటుంబాలకు సాయం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలను అభ్యర్థిస్తున్నాను" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

### సగం సగం ఏర్పాట్లు చేశారు : పవన్ ఖేడా

ప్రయాగ్ రాజ్ కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు మరణించడం చాలా బాధాకరమని కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం అధిపతి పవన్ ఖేడా తెలిపారు. కుంభమేళాకు సగం సగం ఏర్పాట్లు చేశారని ఆరోపించారు. ఇంకా చాలా మంది పుణ్య స్నానాలు ఆచరించేందుకు త్రివేణి సంగమానికి వస్తారని, కాబట్టి అదనపు భద్రతా దళాలను అక్కడికి మోహరించాలని కోరారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్టు చేశారు.

**మోదీ ఆరా**

తొక్కిసలాట ఘటన నేపథ్యంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. గంటలో నాలుగు సార్లు సీఎంతో మాట్లాడి తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తక్షణ సహాయ చర్యలకు పిలుపునిచ్చారు. "కుంభమేళాలో పరిస్థితిని ప్రధాని మోదీ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. యూపీ సర్కార్ తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ఇప్పటివరకు మూడుసార్లు యూపీ సీఎం యోగితో మాట్లాడారు. " అని అధికారిక వర్గాలు తెలిపాయి.

### అఖిలేశ్ స్పందన ఇదే!

మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. "మహా కుంభమేళాలో జరిగిన దుర్ఘటనలో భక్తులు మరణించారనే వార్త చాలా బాధాకరం. క్షతగాత్రులను ఆదుకోవడానికి, గందరగోళాన్ని అరికట్టడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించడానికి ఎయిర్ అంబులెన్స్ లను మోహరించాలి. శాంతి భద్రతలను కాపాడుకోవడానికి మెరుగైన నిఘా అవసరం. ఈ క్లిష్ట సమయంలో భక్తులు ఓపికగా, ప్రశాంతంగా ఉండాలి" అని అఖిలేశ్ ఎక్స్ పోస్టు చేశారు.

### ఆ ఘటన చాలా విచారకరం : మాయావతి

కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం, గాయపడం విచారకరమని యూపీ మాజీ సీఎం, బీఎస్పీ అధినేత్రి మాయావతి తెలిపారు. బీఎస్పీ కార్యకర్తలు భాధితులకు అండగా ఉండాలని ఆమె కోరారు. ఈ మేరకు ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.
కుంభమేళా తొక్కిసలాట ఘటనపై ఆప్ జాతీయ ప్రతినిధి అనురాగ్ ధండా స్పందించారు. "ఇది చాలా విచారకరమైన వార్త. కోట్లాది మంది భక్తులు కుంభమేళాకు తరలివచ్చారు. యూపీ సీఎం యోగి అక్కడ ఉండకుండా దిల్లీకి ఎన్నికల ప్రచారం కోసం వచ్చారు. వీఐపీల భద్రత కోసం అన్ని ప్రయత్నాలు జరిగాయి. ప్రభుత్వం చేసిన ఏర్పాట్లతో సామాన్య ప్రజలు మిగిలిపోయారు" అని అనురాగ్ ధండా విమర్శించారు. ఐపీల భద్రత కోసం అన్ని ప్రయత్నాలు జరిగాయి. ప్రభుత్వం చేసిన ఏర్పాట్లతో సామాన్య ప్రజలు మిగిలిపోయారు" అని అనురాగ్ ధండా విమర్శించారు.



## మంత్రిని కలిసిన టీఎన్జీఓఎస్ నాయకులు

**టీ మీడియా, జనవరి 29, వనపర్తి బ్యూరో :** టీఎన్జీఓఎస్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నాయకులు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతమ్మ ని కలవడం జరిగినది అని జిల్లా టీఎన్జీఓఎస్ అధ్యక్షులు జి పద్మ తెలియ జేశారు. అంగన్వాడి సమస్యలపై మాట్లాడడం జరిగింది. టీచర్ కి 26 వేల జీతం ఆయాకు 18,000 జీతం కనీస వేతనం ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్కి ఐదు లక్షలు ఆయాకు మూడు లక్షలు ఇవ్వాలని, ఉన్న జీవితంలో సగం పింఛన్ ఇవ్వాలని కోరడం జరిగినది. సెంటర్ అద్దెలు, కూరగాయ బిల్లులు, గ్యాస్ బిల్లులు సకాలంలో ప్రతినెలా చెల్లించాలని కోరడం జరిగింది. టీచర్, ఆయాల పోస్టు భర్తీ గురించి మాట్లాడటం జరిగినది. అలాగే మినీ అంగన్వాడీ టీచర్స్ మెయిన్ అయినా ఇంకా వాళ్లకు మినీ టీచర్ జీతమే వస్తుంది మెయిన్ జీతం రావాలని కోరారు. వంట సామాగ్రిలన్నీ పాడైపోయిన కొత్తవి ఇవ్వాలని , ఇంచార్జ్ సెంటర్స్ బాధ్యతలు వహిస్తున్న టీచర్లు ఆయాలకు అదనంగా ఖర్చులకు అమౌంట్ ఇవ్వాలని , రెండు యాప్ లో పని భారం పెరిగినది కాబట్టి ఒకే యాప్ చేయాల్సిందిగా కోరారు. అలాగే ఫోన్లు బదులుగా ట్యాబ్లు ఇవ్వాలని, అలాగే అదనపు పనులు బిఎల్వో లాంటివి పనులను తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా వేసవి సెలవుల గురించి మంత్రి సానుకూలంగా స్పందించారు. మీ కోరికలను తప్పకుండా తీరుస్తామని త్వరలోనే మీ జీతాలు పెంచుతామని వేసవి సెలవులు గురించి కూడా ఆలోచిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇందిర, నాగమణి, జి పద్మ టిఎన్జిఓఎస్ జిల్లా అధ్యక్షురాలు, వెంకటేశ్వరి, చిట్టెమ్మ, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, మాదమ్మ తదితరులు పాల్గొన్నారు .ం



## విద్యార్థిని,విద్యార్థులకు పండ్లు పంపిణీ

**టీ మీడియా,జనవరి 28,గోదావరిఖని :**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ముస్త్యాల, సుందిళ్ల గ్రామాల్లోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని దాన్ని అలాగే కొనసాగిస్తామని గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి బుధవారం ఆయా పాఠశాలల్లో సుమారు 400 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ బుధవారం పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. సమాజ సేవ చేసే వాళ్లకు పదవులతో సంబంధం లేదని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థులకు పండ్ల పంపిణీ ఉంటుందని లావణ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## కౌన్సిలర్ల సన్మాన సభలో మాజీ మంత్రి

**టీ మీడియా, జనవరి 29, మేడ్చల్:**గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యుల పదవి కాలం పూర్తి అయినా సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కౌన్సిల్ సభ్యుల సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు పాల్గొని కౌన్సిల్ సభ్యులకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం తెలిపారు. ఆయన మాట్లాడుతూ పదవితో పని లేకుండా ప్రజల సమస్యలు తెలుసుకుని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తదితర పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# బాక్సింగ్ లో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు

## - సన్మానించిన బిజెపి నాయకులు



**టీ మీడియా, జనవరి 29, వనపర్తి బ్యూరో :** జనవరి 26,27 తేదీలలో రాష్ట్ర రాజధాని హైదరాబాదు, ఉప్పల్ లో రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను బుధవారం చిట్యాల గ్రామంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి %డ% జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ల గోజూరియో కరాటే , కిక్ బాక్సింగ్ అకాడమీ చిట్యాల విద్యార్థులు అండర్ 10,11%డ%12 విభాగంలో పోతుల భవ్య శ్రీ (బంగారు పతకం) బర్కం శ్రావ్య శ్రీ (కాంస్య పతకం)అండర్ 13,14, 15 విభాగంలో సింగారపు ఝాన్సీ( బంగారు పతకం )పోతుల సిద్దార్థ (కాంస్య పథకం ) సాధించడం జరిగింది. ఫిబ్రవరి నెలలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధిపెద్దిరాజు మాట్లాడుతూ విద్యార్థుల శారీరిక మానసిక వ్యక్తిత్వ వికాసానికి ఎదుగుదలకు కరాటే, కిక్ బాక్సింగ్ ఆత్మరక్షణ విద్యలు ఎంతగానో దోహదపడతాయని విజేతలుగా నిలిపి వారి తల్లిదండ్రులను గ్రామ యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచుతున్నాడని దీనిని ఇలాగే కొనసాగించి ఉన్నత విద్యతోపాటు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోపోతు శ్రీనివాసులు, శ్రీనివాస్ గౌడ్, మాజీ మండలనరేందర్ శెట్టి, బూత్ కమిటీ ప్రదీప్ కుమార్, శంభుల రమేష్, గుట్టగాడి ఆంజనేయులు, నరేష్ కుమార్, గుట్టకాడి రాజు, గుట్టకాడి కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

# టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

**టీ మీడియా,జనవరి29, మేడ్చల్:**
టీ మీడియా నూతన 2025 క్యాలెండర్ని శంబిపూర్ ఆఫీస్ నందు మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ రిపోర్టర్ ప్రశాంత్,పిఎసిఎస్ చైర్మన్ బాలరెడ్డి, మాజీకౌన్సిలర్ అనంతస్వామి,టీఆర్ఎస్ నేత వేణుగౌడ్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు



